క్లుప్తంగా

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

కేశంపేట: పాపిరెడ్డిగూడ గ్రామ పరిధిలోని అవాజ్‌మీయా పడకల్‌లో శనివారం ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ నిర్మాణానికి రూ. లక్ష సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశ్, శ్రీధర్‌రెడ్డి, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, తాండ్ర ఉమాపతిరెడ్డి, రంగారెడ్డి, పాలెమోని శివయ్య, భిక్షపతి, నారాయణ, నర్సింలు, గోవింద్ నాయక్, బద్రాది, శేఖర్‌రెడ్డి, బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు పని చేయాలి

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్ రెడ్డి

కొందుర్గు: గ్రామాల్లో పార్టీ పటిష్టతకు కార్యకర్తలు పని చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని ముట్పూర్, టేకులపల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని మరోసారి అధికారంలోకి తెస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నర్సింహా రెడ్డి, పవిత్రాదేవి, ఎంపీటీసీ రామ్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, యాదయ్య, సందీప్, శివలింగం, రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఇండియా-పాక్ మ్యాచ్‌కు ఎల్‌ఈడీ స్క్రీన్



క్రికెట్ మ్యాచ్ వీక్షించేదుకు ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్

చేవెళ్ల: మండలకేంద్రంలో శనివారం సాయంత్రం ఇండియా-పాకిస్థాన్ క్రికెట్‌మ్యాచ్ సందర్భంగా క్రికెట్ అభిమానులు వీక్షించేందుకు ఓ అభిమాని, ఫొటోగ్రాఫర్ వెంకటేశ్ ఉచితంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌లు ఎప్పుడు జరిగినా, ఆ మ్యాచ్‌లను అభిమానులు వీక్షించేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తునట్లు ఆయన పేర్కొన్నారు. తాజాగా శనివారం కూడా క్రికెట్‌మ్యాచ్ ఉండడంతో ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారన్నారు. దీంతో క్రికెట్ అభిమానులు అతన్ని అభినందిస్తున్నారు.

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు సమ్మె నోటీస్ అందజేత



ఎంఈఓ అక్బర్‌కు సమ్మె నోటీస్ అందిస్తున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు

చేవెళ్ల: విద్యాశాఖలో పనిచేస్తున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేవెళ్ల మండల విద్యాధికారి అక్బర్‌కు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మెసెంజర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. 15ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించాలని వారు కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్, ఎక్స్‌గ్రేషియా, ప్రసూతి సెలవులు వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు క్రిష్ణ, శంకర్, నర్సింలు, శ్రీనివాస్, ఆపరేటర్ శ్రీనివాస్, కుశాలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి

సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలువురు నేతలు కొనియాడారు. అనంతరం ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలో అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి సంక్షేమ పథకాలను ఆయన ప్రవేశపెట్టారని గుర్తుచేసుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందజేసి, చాలా మంది ప్రాణాలను నిలబెట్టిన మహావ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



మొయినాబాద్: జేబీఐటీ వద్ద వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



షాబాద్: నివాళులర్పిస్తున్న పీసీసీ ప్రచార కమిటీ కార్య నిర్వహణ సభ్యులు భీం భరత్



షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



శంకర్‌పల్లి: వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాచమల్ల సిద్దేశ్వర్



చేవెళ్ల: వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేజీబీవీకి వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయండి

కొత్తూరు: మండలకేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల హాస్టల్‌కు వెళ్లే ప్రధాన రోడ్డును అభివృద్ధి చేయాలని ఏబీవీపీ మండల కన్వీనర్ నరేశ్‌చారి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు గుంతలుగా మారడంతో పాటు వీధి దీపాలు లేని కారణంగా రాత్రిళ్లు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాత్రిపూట, అత్యవసర సమయాల్లో హాస్టల్‌కు వెళ్లేందుకు సిబ్బంది, విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు చేపట్టాని వారు కోరారు.

సాక్ష్యం యాప్‌పై అవగాహన



యాప్ వివరాలు వెల్లడిస్తున్న భగవంతు

కేశంపేట: మండల మహిళ సమాఖ్య భవనంలో శనివారం సాక్ష్యం యాప్‌పై గ్రామ బుక్ కీపర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్ష్యం యాప్‌లో లోడ్ చేయాల్సిన విషయాలను ఏపీఎం భగవంతు వివరించారు. మహిళ సంఘాల్లో సభ్యుల యొక్క పూర్తి సమాచారాన్ని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు బాలరాజు, నరసింహా, మండల మహిళ సమాఖ్య కార్యదర్శి సుగుణమ్మ, సీసీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు పోరాటాలే శరణ్యం

సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర



మాట్లాడుతున్న ఉప్పరి శేఖర్

శంకర్‌పల్లి: సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్న సగర జాతి డిమాండ్ల సాధనకు పోరాటాలే శరణ్యమని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్‌లో శనివారం సగర సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. 'పేరు గొప్ప..ఊరు దిబ్బ' అనే చందంగా సగరుల జీవితాలు మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ(డి)లో సగర కులం ఉండటంతో పేద సగరులకు విద్యా, ఉద్యోగ అవకాశాలు సక్రమంగా అందక మరింత వెనుక బడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న సగరులు ఏక తాటిపైకి వచ్చి హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సగరుల జీవితాల్లో వెలుగు నింపేందుకు చట్ట సవరణ చేసి తమ కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. అంతేకాకా సగరులకు రాజకీయ గుర్తింపు లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్కసత్యం సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల బాలు సగర, కోశాధికారి దామోదర్ సగర, సర్పంచ్ రవిందర్‌గౌడ్, ఉప సర్పంచ్ శాంతికిషన్ సింగ్, శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేశ్, వార్డు సభ్యులు శివకుమార్, రాజుగౌడ్, సురేందర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి నగర్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, శివకుమార్, ఉపాధ్యక్షుడు వేణు, సంయుక్త కార్యదర్శి జయప్రకాశ్ పాల్గొన్నారు.

క్రీడారంగానికి ప్రభుత్వం పెద్ద పీట

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: ప్రభుత్వం క్రీడాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం రాయికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతీ గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి కావాల్సిన సదుపాయాలను, క్రీడా సామగ్రిని ప్రభుత్వం సమకూరుస్తుందని చెప్పారు. ఈ సదుపాయాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ప్రతీ క్రీడాకారుడు క్రీడల్లో స్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిపోతే నిరుత్సాహ పడకుడదని రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, అశన్నగౌడ్, ఎంఈఓ శంకర్ రాథోడ్, సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

నాగర్‌గూడ సర్పంచ్ ఈదుల కృష్ణగౌడ్



నాగర్‌గూడలో చిన్నారికి పరీక్ష చేస్తున్న డాక్టర్

షాబాద్: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఉచిత వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌గూడ సర్పంచ్ ఈదుల కృష్ణగౌడ్ అన్నారు. శనివారం నాగర్‌గూడ గ్రామంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్లకు చెందిన పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 222 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 25 మందికి ఆపరేషన్ చేయాలని వారు గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్స్‌పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, మహేందర్‌రెడ్డి ఆస్పత్రి డీజీఎం సుమన్‌కుమార్, నీరజ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



చౌదరిగూడలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణ 15 వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాత సహిత ఊరేగింపు నిర్వహించారు. కోలాటం, భజనల మధ్య హనుమాన్‌చిత్రపటాన్ని ఊరేగిస్తూ పూజలు చేశారు. అనంతరం మానిక్‌ప్రభు దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన బాల మర్తాడ్ మహారాజ్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. హిందూ ధర్మం విశిష్టతను వివరించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్నపేట, పద్మారం, ఎల్కగూడ భజనమండలి సభ్యులు చేసిన కోలాట భజన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ ప్రాంత అధ్యక్షుడు శివరాములు, ఆలయ ధర్మకర్త ప్రభు, భక్తులు శ్రీనివాసు, భూపాలచారి, కుర్మయ్య, అనీల్, కుమారస్వామి, రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

ఎంపీపీ విజయలక్ష్మి



ధర్మాసాగర్ పాఠశాలలో సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీపీ విజయలక్ష్మి

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎంపీపీ ఎం విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. ధర్మసాగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేదని పాఠశాలలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని సోషల్‌మీడియాలో వచ్చిన విషయాన్ని గుర్తించి ఎంపీపీ శనివారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్థానిక నాయకులతో కలిసి పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు చెప్పిన ప్రకారం పాఠశాల ప్రహరీ నిర్మాణంతో పాటు కనీస సౌకర్యాల ఏర్పాటునకు తన సొంత నిధులు రూ. 5లక్షలు కేటాయిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను కూడా పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రమణారెడ్డి, రాజిరెడ్డి, విజయ్, రాంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తాం



మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు వర్రి తులసిరామ్ విజయ్‌కుమార్

బీజేపీ నాయకులు వర్రి తులసీరామ్ విజయ్‌కుమార్

షాబాద్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ నాయకులు వర్రి తులసీ రామ్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో 'నా దేశం.. నా మట్టి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు దేశ భక్తిని కలిగి ఉండాలన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ఢిల్లీలో అమరవీరుల స్మారకస్తూపం నిర్మాణానికి ప్రతీ ఇంటి నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు చెప్పారు. ఆ మట్టిని ఢిల్లీకి పంపుతామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి, నియంత పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతీ ఇంటింటికి తిరిగి వివరిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ కన్వీనర్ రాము, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మహేందర్, శ్రీశైలం, ప్రశాంత్, మల్లికార్జున్, సురేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, జనార్ధన్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి పల్లకీ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజన భక్త బృందం సభ్యులు పాటలలు పాడుతూ స్వామి వారిని ఘనంగా ఊరేగించారు. మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలి నర్సింహ్మ, జూపల్లి కౌసల్య, శంకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రఘుపతిరావు, కృష్ణ, ప్రమోద్, సునీల్ కౌన్సిలర్ లతా శ్రీ, శ్రీశైలంగౌడ్, గడ్డమీది రమేశ్, రఘు, రఘునందన్, రాఘవేందర్, నర్సింలు, లక్ష్మణ్, కిషన్, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణచారి, శంకర్‌గౌడ్, పద్మ వెంకటేశ్, గోరియా నాయక్, బచ్చన్న, కొత్త సత్తయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

కొత్తూరు: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. తిమ్మాపూర్ చౌరస్తా కాలనీలో శనివారం కనకదుర్గ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ పూజలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దైవచింతన కలిగిన వారు తోటివారితో ప్రేమానురాగాలతో మెలుగుతారని చెప్పారు. అంతేకాకుండా వారు తోటి వారికి సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కోస్గి శ్రీనివాస్, దేవేందర్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, రవీందర్, ప్రమోద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వివక్షను అరికట్టేందుకే 'సమతా సైనిక్‌దళ్'

రాష్ట్ర అధ్యక్షుడు మాల రవీందర్



నియామక పత్రాలను అందజేస్తున్న రాష్ట్ర కమిటీ నాయకులు

చేవెళ్ల: పీడిత వర్గలపై జరిగే దాడులను, వివక్షను అరికట్టేందుకే సమతా సైనిక్‌దళ్ పనిచేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు మాల రవీందర్ తెలిపారు. చేవెళ్ల మండలకేంద్రంలోని అంబేడ్కర్‌భవన్‌లో శనివారం సమతా సైనిక్ దళ్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వెనుకబడిన వర్గాలకు, పేదలకు అండగా ఉంటామన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రుల మల్లేశ్ ఆధ్వర్యంలో జిల్లా, మండల కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా దామరగిద్ద గ్రామానికి చెందిన మాచనపల్లి రామస్వామి, ఉపాధ్యక్షుడిగా బురాన్‌నరేశ్, కార్యదర్శులుగా పోతురాజు నరేశ్, ఎం నర్సింహులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పామెన గ్రామానికి చెందిన బ్యాగరి రవికుమార్, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌లను ఎన్నిక చేసిన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, ప్రభాకర్, రాంచందర్, విజయ్, నవీన్, యాదగిరి, మల్లేశ్, ఇబ్రాయిల్, సతీశ్ పాల్గొన్నారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోండి

తహసీల్దార్ అజీంఅలీ



వేములనర్వలో బీఎల్‌ఓ కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్ అజీంఅలీ

కేశంపేట: 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అజీంఅలీ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేర ఓటర్ల జాబితా, సవరణలో భాగంగా బిఎల్‌ఓలు ఆయా గ్రామాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాపిరెడ్డిగూడ, వేములనర్వ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ అజీంఅలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ప్రతీ ఒక్కరికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలన్నారు. లేకుంటే ఎదైనా ఒక్క ఓటును తొలగిస్తామని ఆయన చెప్పారు. పాపిరెడ్డిగూడ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.